manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 234 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 27.02.2025



# హరోం..హర



- శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
- ఘనంగా మహా శివరాత్రి.. భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు
- కన్నులపండువలా శివ కల్యాణం


'హర హర మహాదేవ.. శంభో శంకర..' అంటూ భక్తజనం కైలాస నాథుడు, బోలా శంకరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి పులకించిపోయారు. మహా శివరాత్రి వేడుకలను బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రముఖ శైవక్షేత్రాలైన పాలకుర్తి సోమేశ్వరాలయం, బచ్చన్నపేటలోని కొడ్వటూరు సిద్దేశ్వర ఆలయంలో శివ కల్యాణాన్ని కన్నులపండువలా జరిపించారు. వరంగల్‌లోని వేయి స్తంభాల దేవాలయంలో ఎంపీ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బచ్చన్నపేట మండం కొడ్వటూరులో జరుగుతున్న సిద్దేశ్వర బ్రహ్మోత్సవాల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పాలకుర్తి సోమేశ్వరాలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి దర్శించుకున్నారు. లింగాలఘణపూర్ మండలంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. జనగామ మండలం చీటకోడూరు ఆలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలోని శివరాత్రి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. - మన చౌరాస్తా, నెట్ వర్క్





- వివరాలు లోపలి పేజీల్లో..

General News



# కల్యాణ వైభోగమే..

- కన్నులపండువలా శివపార్వతుల కల్యాణం
- పట్టువస్త్రాలు సమర్పించిన ఈవో చందం వంశీ
- వేడుకల్లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి
- శివ నామ స్మరణతో మార్మోగిన సిద్దుల గుట్ట





**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** అశేష భక్తజనం నడుమ.. మేళ తాళాలు, వేద మంత్రాల సాక్షిగా.. శివపార్వతుల కల్యాణం.. కమనీయంగా జరిగింది. కొడవటూరు గ్రామంలోని శ్రీసిద్దేశ్వరాలయ ప్రాంగణంలో వీరశైవ సాంప్రదాయ ప్రకారం బ్రాహ్మణులు నిర్ణయించిన ముహుర్తాన మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం రాత్రి 9.01 నిముషాలకు ప్రారంభమై కల్యాణం 10.30 గంటల వరకు కన్నుల పండువగా సాగింది. ప్రభుత్వం తరపున ఈవో చిందం వంశీ పట్టువస్త్రాలు సమర్పించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు ఆలయ ప్రధాన పూజారి ఓం నమః శివాయ, అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు. మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా యాదాద్రి భువనగిరి, జనగామ, కరీంనగర్, ఆలేరు, చేర్యాల, వరంగల్, హైదరాబాద్, సిద్దిపేట వంటి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కల్యాణంలో 200 పైగా జంటలు పాల్గొన్నారు. కొడవటూరుతో పాటు మండలంలోని ఆలీంపూర్, చిన్న రాంమన్‌చర్ల, పోచన్నపేట, కొన్నె, కేశిరెడ్డిపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భారీ బందోబస్తు

సీఐ అబ్బయ్య ఆధ్వర్యంలో బచ్చన్నపేట ఎస్సై హమీద్, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాన్స్ కో ఏఈ రాజు ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా పర్యవేక్షించారు. వైద్యశాఖ ఆధ్వ ర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయల చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బి.మల్లారెడ్డి, ఇమ్మడి తిరుపతి రెడ్డి, వల్లాల సత్యనారాయణ, ఇర్ల శివరాములు, సుత్రేమి రామకృష్ణ, మంతపూరి రాములుగౌడ్, బాల బాస్కర్, నేరేల్ల రాజేష్, రావుల బిక్షపతి, కాసిరెడ్డి శ్రీనివాస్, పెలివెల్లి వెంకటయ్య, కిసరి రమేష్ ముదిరాజ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, అర్చకులు ఓం. నమఃశివాయ, ఎం.సంఘ మేశ్వర్, మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది లక్ష్మికాంత రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి

**బచ్చన్న పేట, మన చౌరస్తా :** సిద్దేశ్వరస్వామి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండాలి.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామిని కోరుకున్నట్టు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కొడువటూరులోని సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి పూజలు చేశారు.





# చీటకోడూరులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూజలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం చీటకోడూరు శ్రీ పంచకోసు రామ లింగేశ్వర స్వామికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పత్యేక పూజలు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ఆయన స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయంలో సదుపాయాలు మెరుగు పర్చుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మేకల కలింగరాజు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఇర్రి రమణారెడ్డి, ఉడుగుల నర్సింహులు, ముస్త్యాల దయాకర్, శ్రీశైలం, ఉల్లెంగుల సందీప్ తదితరులు ఉన్నారు.

## బచ్చన్నపేటలో...

**బచ్చన్నపేట :** శివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని చిన్న రాంచర్ల గ్రామంలోని స్వయంభు లింగేశ్వరాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని శివ లింగానికి అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, బొడిగం చంద్రారెడ్డి, దాసరి కరుణాకర్ రెడ్డి, ఆజామ్, గుర్రాలలలిత నర్సిరెడ్డి, వంగ మల్లారెడ్డి, దాసరి రాంరెడ్డి, బుషిగంపల చంద్రయ్య , గిరబోయిన అంజయ్య, చింతకింది శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల కరుణాకర్ రెడ్డి, రేణిగుంట వెంకటేష్, గుండ వెంకటేష్, బేజుగం మహేష్, నక్క రాములు, వంగ తిరుపతిరెడ్డి, హరీష్, తరుణ్ గాదేపాక మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూజలు చేసిన మార్కెట్ చైర్మన్



**జనగామ, మన చౌరాస్తా :** మహా శివరాత్రి సందర్భంగా జనగామ మండలం చిటకోడూరులోని శ్రీరామలింగేశ్వర స్వామివారిని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆయన అభిషేకం చేశారు. అనంతరం గ్రామ నాయకులు, పూజారులు వ్యవసాయ శివరాజ్ యాదవ్‌ను సత్కరించారు. ఆయన వెంట జనగామ మండల ముఖ్య నాయకులు ఓరుగంటి నర్సింహులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేష్, నాయకులు సింగరి ప్రశాంత్ ప్రదీప్, రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు బనుక ప్రభాకర్, రవి కుమార్, పత్తి ప్రకాష్, క్రాంతి, రాజు, ఆర్వింద్, రాజేష్ పాల్గొన్నారు.

Local News



# సోమన్న సన్నిధికి పోటెత్తిన భక్తులు

**వైభవంగా కల్యాణోత్సవం**

**పట్టు వస్త్రాలు సమర్పించిన అదనపు కలెక్టర్, డీసీసీ**



**పాలకుర్తి, మన చౌరాస్తా :** సోమేశ్వరాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు, మహా జాతర వైభవంగా కొనసాగుతోంది. బుధవారం ఉదయం నుంచి భక్తుల రద్దీ ఏకదాటిగా కొనసాగుతుంది. సదూర ప్రాంతాల నుంచి తరలిచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. క్షీరాద్రి పైనుంచి కింది వరకు దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో 300 మంది పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాజేందర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వం తరపున అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీసీ రాజమహేంద్ర నాయక్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆర్‌డీవో ఎంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఈవో మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.












## పోలింగ్ సామాగ్రి పంపిణీ

**పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పరిధిలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో బుధవారం జనగామలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని అందుకుని, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు. ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. 12 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ గోప్యతను కచ్చితంగా పాటించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితర అధికారులు ఉన్నారు.



## కురుమలు రాణించాలి : బీర్ల



**బచ్చనపేట, మన చౌరస్తా :** కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సిద్దులగుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, సిద్ధిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని కురుమ, రాష్ట్ర నాయకులు అందే బీరన్న, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్ణ శ్రీశైలం, కామల్ల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సూర్న శ్రీకాంత్, మీస పార్వతి సత్యనారాయణ, గౌండ్ల శ్రీనివాస్, చిగుళ్ల రాములు, కడారి నవీన్, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

## బాలయ్య రూట్‌లో...

# మిల్కీ బ్యూటీ

మహాకుంభమేళాకు వెళ్లిన వారూ.. వచ్చిన వారే కాదు... ఆ దృశ్యాలను కలకాలం చూడాలనుకున్న వారి కోసం కూడా ఆలోచిస్తోంది తెలుగు సినిమా ఇండస్ట్రీ. ఆల్రెడీ మహా కుంభమేళాలో కొన్ని సన్నివేశాలను చిత్రీకరించింది అఖండ 2 టీమ్. లేటెస్ట్ గా అక్కడే ప్రమోషన్లు మొదలుపెట్టింది ఓదెల 2 యూనిట్. తమన్నా ప్రధాన పాత్రలో అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న సినిమా ఓదెల 2. ఈ సినిమా టీజర్‌ని చిత్ర బృందం కుంభమేళాలో విడుదల చేసింది. శివశక్తిగా తమన్నా నటన ఆశ్చర్యపరుస్తుందన్నారు మేకర్స్. ఓదెల ఫస్ట్ పార్టు సూపర్ డూపర్ హిట్ కావడంతో సెకండ్ పార్టును అత్యంత భారీ వ్యయంతో తెరకెక్కిస్తున్నారు మేకర్స్. నిర్మాతలకే కాదు... మిల్కీ బ్యూటీకి కూడా ఈ సినిమా సక్సెస్ చాలా ఇంపార్టెంట్.రీసెంట్ టైమ్స్ లో భారీగా చెప్పకోదగ్గ హిట్స్ లేవు తమన్నా ఖాతాలో. అందుకే ఈ లేడీ ఓరియంటెడ్ ప్రాజెక్ట్ మీద ఫస్ట్ నుంచీ హోప్స్ పెట్టుకున్నారు. సినిమా స్టార్టింగ్ నుంచీ శివశక్తిగా మిల్కీ బ్యూటీ తనను తాను పోట్రే చేస్తున్న విధానం కూడా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అవుతోంది.ఈ ఏడాదే స్క్రీన్స్ మీదకు రానుంది ఓదెల సీక్వెల్. తమన్నాకున్న క్రేజ్‌తో మంచి ఓపెనింగ్స్ వస్తాయనే అంచనాలున్నాయి. రీసెంట్ టైమ్స్ లో స్పెషల్ సాంగులతో క్రేజ్‌ని కంటిన్యూ చేస్తున్నారు తమన్నా. ఆ ఎఫర్ట్ ఈ సినిమాకు ప్లస్ కావాలని కోరుకుంటున్నారు అభిమానులు.

